
# నలుగురితో పాటు నారాయణా!



పెనుమాక నాగేశ్వరరావు

ఒకప్పుడంటే నారాయణ నలుగురితో పాటు నారాయణే కాని ఇప్పుడు మాత్రం నలుగురితోపాటు కాదు నారాయణ. పరిస్థితు లలా మారాయి మరి.

మూడు కాలాల్లోనూ వేసవికాలం అంటేనే దాదాపు అందరికీ అయిష్టం, కష్టం కూడా. ఆ వడగాడ్పులు, దిగకారే చెమటలు ... కానీ ఆదినారాయణకు మాత్రం వేసవి కాలం అంటేనే మహా ఇష్టంగా మారింది. అందుకే ఇప్పుడు ఆదినారాయణ నలుగురితోపాటు కాదు.

ఉద్యోగస్థు లెవరికైనా ఆదివారంనాడు పండుగ [సెలవున్న పండుగ] వస్తే, జీవితంలో సమస్తం పోగొట్టుకున్నంత బాధ కలుగుతుంది. ఆదినారాయణ కూడా ఉద్యోగస్తుడే. అయితే నేం? ఆదివారం నాడు పండుగ వస్తే అతనికి మహా సంతోషం. పండుగ సంబరం అంతా అతని ముఖంలోనే తాండవిస్తుంటుంది. అందుకే నలుగురితోపాటు కాదు నారాయణ.

వేసవిలో ప్రతిరోజూ అనుభవించే కరెంటు కోత కంటే ఆదివారం నాటి కరెంట్ కోత గుండె కోత కంటే ఎక్కువ బాధాకరం ఎక్కువమందికి. టీ.వీ. కార్యక్రమాలు చూడలేకపోవటం ఒక ఎత్తయితే, ఇంట్లో పిల్లల అల్లరి వగైరా మరో ఎత్తు. అందుకే ఆదివారం నాటి కరెంట్ కోత అంతటి బాధాకరం. కాని ఆదినారాయణకు మాత్రం అలాంటి బా ధేం లేదు.

అన లిలాంటి మార్పు ఆదినారాయణలో ఎందుకు కలిగింది? ఎప్పటినుంచి కలిగింది అనేదానికి సమాధానం కావాలంటే ఓ చిన్న కథ చెప్పుకోవాలి.

ఆదినారాయణ పనిచేసే ఆఫీసుకు ఆదివారం సెలవుదినం కాదు. ప్రతి గురువారం సెలవు.

పాపం, ఆదినారాయణకు ఈ పరిస్థితి ఇబ్బందికరంగా తయారైంది. తన భార్య కూడా మరో ఆఫీసులో ఉద్యోగిని కావడం తన ఇబ్బందిని మరింత పెంచింది. ఆమెకు ఆదివారం సెలవు.

ఆదివారంనాడు ఇంటి చుట్టుపక్కలవారు, ఇంట్లో తన భార్య కూడా ఆనందంగా, తీరిగ్గా పనులు చక్కబెట్టుకోవడం, రోజూకంటే ఆలస్యంగా నిద్ర లేవడం, తను మాత్రం రోజూ మాదిరే ఉదయాన్నే నిద్ర లేచి హడావుడిగా పనులు ముగించుకుని ఆఫీసుకు బయలుదేరటం ఆదినారాయణను అసహనానికి గురిచేసింది.

పెళ్లి అయిన కొత్తల్లో కొన్నాళ్లు తన శ్రీమతి ఆదివారంనాడు కూడా ఉదయాన్నే లేచి ఆదినారాయణ కోసం ప్రత్యేకంగా వంట చేసి కేరేజి సిద్ధం చేసేది. కాని కాలక్రమేణా ఆ బాధ్యతను వదిలేసిం దావిడ.

"అబ్బ! ఆదివారంనాడైనా కాస్త తీరిగ్గా వంటపని ప్రారంభించడానికి వీల్లేదు కదా!" అనటంతో భార్య అంతర్యాన్ని గ్రహించి అప్పటినుంచి ప్రతి ఆదివారం హొటల్లో భోజనం చేయడం అలవాటు చేసుకున్నాడు ఆదినారాయణ. భర్త తన కష్టాన్ని గుర్తించి అర్థం చేసుకున్నందుకు మురిసిపోయింది పాపం, ఆ ఇల్లాలు!

పది సంవత్సరాల నుంచి అనుభవంలో ఉన్నదే అయినా ఆదివారాలు ఆఫీసులో పనిచేయటానికి మాత్రం బోలెడంత అసహనపడుతుంటాడు ఆదినారాయణ. పెళ్లయ్యాక ఆ అసహనం మరింత ఎక్కువైపోయింది.

ఇరుగు పొరుగు వారు, స్నేహితులు, బంధువులు ఎవరైనా ఏదైనా ప్రోగ్రాం పెట్టుకునేటప్పుడు ఆదివారంనాడు నిర్ణయించుకుని, అంతలోనే - "అయ్యో! ఆదినారాయణకు ఆ రోజు సెలవు లేదుగా!" అనుకుంటే ఆ సానుభూతి మాటలకు ఎక్కడ లేని ఉక్రోషం పుట్టుకొస్తుం దతనికి.

"ఇంతమందికి, వీలైన రోజు ఇంకోటి ఉండదు కాబట్టి, నువ్వు సెలవు పెట్టక తప్పదోయ్, నారాయణా!" అని చనువున్నవాళ్లు బలవంతం చేసినప్పుడు, "అబ్బ! ఒక్క రోజు సెలవు పెట్టండి, మా వాళ్ల ఇంటికి వెళ్లి వద్దాం! ఆదివారం అయితే మా అన్నయ్యలంతా ఇంట్లో ఉంటారు" అని శ్రీమతి కోరినప్పుడు తప్పక సెలవలు పెట్టేసి, ఉన్న పన్నెండు క్యాజువల్ లీవ్స్ కాస్తా సంవత్సరంలో మొదటి మూడు నాలుగు నెలల్లోనే అయిపోతాయి పాపం, ఆదినారాయణకు.

'ఛీ! ఛీ! పాడు బతుకు! సెలవు రోజున ఇద్దరం కలిసి అలా షికారుగా ఎటైనా వెళ్లటానికి లేదు. ఊరంతా ఒకదారయితే ఉలిపికట్టె దొక దారని, అలాంటి ఆఫీసులోనే ఉద్యోగం రావాలా మీకు! అయినా అదేం ఆఫీసూ!' అంటూ ఎప్పుడైనా భార్య నిష్ఠూరాలాడితే మాత్రం ఆదినారాయణ నిజంగా తెగ బాధపడిపోతాడు.

ఎంత బాధపడినా, మరెంత ఉక్రోషపడినా ఆదివారాలు ఆఫీసుకు వెళ్లక తప్పదు ఆదినారాయణకు.

"అమ్మకు, అంకుల్‌కు, ఇంకా చాలామంది పెద్దవాళ్లకు - మా అందరికీ స్కూల్‌కి కూడా ఆదివారాలు సెలవైతే, మీ ఆఫీసుకేంటి నాన్నా గురువారం నాడు సెలవిస్తారు!" అంటూ అమాయకంగా అడిగిన ఆదినారాయణ ఆరేళ్ల కొడుకు ప్రశ్నకు ఏదో ఒక సమాధానం చెప్పి, వాడిని సంతృప్తిపరచడానికి ఆదినారాయణ ఎంత అవస్థ పడిపోయాడో! అయినా అప్పుడప్పుడూ వాడు తండ్రి ఆఫీసు గురించి అవహేళనగా మాట్లాడితే, అలాంటప్పుడు వాడి హావభావాలు చూసి ఆనందపడుతూనే తన పరిస్థితికి తనే నిందించుకోవటం, ఆఫీసును,



## చిలక మారింది

తను ఏ వ్యాపారం చేస్తే బాగుంటుందో తెలుసుకుందామని చిలక జ్యోతిష్కుడి దగ్గరకెళ్లాడు శంకర్రావు.

చిలక తీసిన చీటీని చూసి చెప్పా డతడు - "దొరా! చీరల వ్యాపారం పెట్టు! బహు పసందుగా నడుస్తది!"

"అదేమిటయ్యా! పొద్దున చెప్పించుకున్నప్పుడు బ్రాందీ షాపు పెట్టమని, ఇప్పు డేమో చీరల షా పంటున్నావ్!"

"క్షమించు, దొరా! చిలక మారింది. పొద్దున తీసింది మగ చిలక. ఇప్పుడు తీసింది ఆడ చిలక!"

ఎస్. జి. శేషాద్రి [పావగడ]

ఆఫీసర్లను ఆడిపోసుకోవడం చేస్తూంటాడు ఆదినారాయణ.

ఆదినారాయణ ఆదివారాల అవస్థ ఇలా ఉంటే, గురువారాల పరిస్థితి మరీ శోచనీయంగా, దయనీయంగా ఉంటుంది పాపం.

గురువారంనాడు ఆలస్యంగా నిద్రలేచిన ఆదినారాయణకు ఇంటా, బయటా ఎవరూ కనిపించరు. ఇంట్లో బామ్మగారు, బయట పసివాళ్లు, ఆడవాళ్లు తప్ప, కాసేపు ఎవరితోనైనా కబుర్లాడుతూ కాలక్షేపం చేద్దామంటే, అప్పడాల పిండి గురించో, అనసూయమ్మగారి ఆఖరమ్మాయి పెళ్లి గురించో మాట్లాడుకుంటూ కూర్చునే ఆడవారు తప్ప మ రెవరూ ఆదినారాయణ కంటపడరు పాపం!

ఒంటరిగా సినిమాలకు వెళ్లటం ఇష్టం ఉండదు అతనికి. జంటగా వెళ్లేందుకు భార్య ఆఫీసులో ఉంటుంది. దగ్గర మిత్రులందరూ కూడా ఎవరి ఆఫీసులకు వాళ్లు వెళ్లి ఉంటారు. పుస్తకాలు చదివే అలవాటు, అభిరుచి లేని ఆదినారాయణకు గురువారం వస్తే చాలు, ఏం చేయటానికీ తోచదు. ఒక్కోసారి తన జీవితం మీద తనకే విరక్తి, అసహ్యం కలుగుతాయి.

అప్పటికీ కుక్కిగా మారిన నులక మంచం బిగిస్తూ కొంతసేపు, సామానులు సర్దుతూ కొంతసేపు గడిపేస్తాడు. టీ.వీ., టేప్ రికార్డర్ తుడిచి, చివరిగా తన సైకిల్ తుడిచేసుకుని స్నానానికి బయలుదేరతాడు. అప్పటికీ సమయం పన్నెండు గంటలు దాటదు. భోజనం పూర్తి చేసి నడుం వాల్చినా, ఓ గంటసేపుకంటే ఎక్కువ నిద్ర పట్టదు. మరొకరికి మరొకరికైతే మ్యాట్నీ సినిమాకు వెళ్లేందుకు అది సరైన సమయం. కాని, పాపం ఆదినారాయణకు మాత్రం సరిగ్గా ఆ సమయానికి అసహనం ఎక్కువైపోతుంది. ఏ పనీ చేయబుద్ధి కాదు. అలాగని ఊరికే ఉండనూలేడు.

గురువారం సాయంత్రం శ్రీమతి ఉపవాసం కావడంతో అల్పాహారానిగ్గానూ పిండి మర పట్టించుకువచ్చే కార్యక్రమం ఒక్కటి తప్ప ఇం కేమీ కనిపించదు ఆదినారాయణకు.

కష్టమో, సుఖమో కడుపు నింపుకునేందుకు కాసులు సంపాదించకా తప్పదు. సంపాదించేందుకు దొరికిన సద్యోగాన్ని సదరు నియమ నిబంధనల ప్రకారం చేయకా తప్పదు. అందుకే విసుగ్గా ఉన్నా విరక్తిగా ఉన్నా పని పూర్తయిందనిపించి ఇంటి ముఖం పట్టాడు ఆదినారాయణ ఓ ఆదివారం.

'నేను ఇంటికి చేరుకునేసరికి టీ.వీ.లో సినిమా కూడా కొంత అయిపోయి ఉంటుంది. భార్యా పిల్లలు ఎంచక్కా స్నానాలు గట్రా పూర్తి చేసుకుని ట్రిమ్ముగా తయారై సినిమా చూస్తూ కూర్చుంటారు. నేను ఇంటికెళ్లి స్నానం వగైరా పూర్తి చేసుకుని టిఫెన్లు ప్లేటు చేత పట్టుకుని టీ.వీ. ముందు కూర్చునేసరికి సగం సినిమా అయిపోతుంది. ఏమిటో ఈ ఆదివారపు నౌకరీ!' అని మనసులో విసుక్కుంటూ ఇల్లు చేరిన ఆదినారాయణ -

రేగిన జుట్టుతో, చెమటలు కారుతూ ఇంటిముందు ఎగురుతూ ఆడుకుంటున్న పిల్లల్ని వాళ్లని పరికిస్తూ అదే రీతిలో కూర్చున్న శ్రీమతి కనిపించేసరికి అయోమయంలో పడ్డాడు.

"ఇ వేం అవతారాలు? శుభ్రంగా స్నానం చేసి సినిమా చూస్తూ కూర్చోక! ఇలా ముఖాలు వేలాడేసుకుని కూర్చున్నా రేం?" మందలింపుగా అడిగాడు.

"బానే ఉందిలెండి! మధ్యాహ్నం నుంచి కరెంటు లేక మేం చస్తుంటే, టీ.వీ. చూస్తూ కూర్చోవాలట! మన ఏరియాలో ఆదివారాలు రోజూకంటే ఎక్కువ కట్ చేస్తారట కరెంటు! మధ్యాహ్నం నుంచి ఉడికిపోయి చస్తున్నాం. మీకేం హాయిగా ఈ బాధ ల్లేకుండా ఆదివారంనాడు కూడా ఆఫీసులో చల్లగా ఏ.సీ. రూములో కడుపులో చల్ల కదలకుండా కూర్చుని వస్తారు!" ఉక్రోషంగా అన్నది భార్య.

ఆదివారంనాడు ఆఫీసు ఉన్నందుకు మొట్టమొదటిసారిగా ఆనందపడిపోయాడు ఆదినారాయణ. అంతేకాదు, ఆదివారం ఆఫీసుకు వెళ్లాల్సి వచ్చినందుకు చిర్రుబుర్రులాడుతూ, చిరుకోపం ప్రదర్శించే భార్య ఆదివారం ఆఫీసుకు వెళ్లినందుకు తనను అదృష్టవంతు డనటం అతనికి మహదానందంగా ఉంది.

అదిగో అప్పట్నుంచి వేసవికాలమన్నా కరెంటు కోత అన్నా ఆదివారం ఆఫీసుకు వెళ్లటం అన్నా మహా ఇష్టం ఆదినారాయణకు. ఆఫీసుకు జనరేటర్ ఉండటంతో కరెంటు కోత కష్టం తెలియదు ఆదినారాయణకు.

●